అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 29 ఆగస్టు 2023 పేజీలు : 04

# పెండింగ్ లేకుండా పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:**
స్పందన గ్రీవెన్స్‌ను ఎలాంటి పెండింగ్‌లేకుండా పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నిర్వహించిన గ్రీవెన్స్ నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 232 అర్జీలను కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తదితరులతోపాటు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రీఓపెన్ పిటిషన్లు 8 ఉన్నాయని, మళ్ళీమళ్ళీ ఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ ఎం.టినాయక్, డిసిఓ కృష్ణనాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, పట్టుపరిశ్రమల శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి డిఎస్ఓ వంశీకృష్ణ, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, ఆర్‌డబ్లూ య్‌ఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సమాజ అభివృద్ధికి మూలం విద్యే

సమాజ అభివృద్ధికి మూలం విద్యయే అని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జగనన్న విద్యాదీవెన ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ కార్యక్రమంలో పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్‌తుంగా ఓబుళపతి, అగ్రిబోర్డు ఛైర్మన్ ఎ.వి.రమణరెడ్డి, జిల్లా సాంఘి సంక్షేమ శాఖ అధికారి శివరంగప్ప, జిల్లా వెనుకబడిన తరగుతుల సంక్షేమం మరియు సాధికారత అధికారిణి నిర్మల జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి మోహన్ రామ్, వసతి గృహాల సంక్షేమ అధికారులు వివిధ పాఠశాలల కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాదీవెన ప్రారంభం



మెగా చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు





వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 28 ప్రభాతవార్త**
చిత్తూరు జిల్లా నగరి బహిరంగసభ నుండి సోమవారం ఏప్రిల్, జూన్-2023 త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యాదీవెన పథకం కింద 9,32,235 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ 680.44 కోట్లను 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటిక అకాడమీ ఛైర్‌పర్సన్ ప్రమీల, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్టీసి రీజినల్ డైరెక్టర్ మంజుల, తదితరులు పాల్గొన్నారు. ఇందులో ఎస్‌సి సంక్షేమం కింద 7,483 మంది విద్యార్థులు వుండగా 6,804 మంది తల్లు ఖాతాలకు 5.24 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎస్‌టి సంక్షేమ కింద 1,707 మంది విద్యార్థులు ఉండగా 1,515 మంది తల్లుల ఖాతాలకు 1.17 కోట్లు, బిసి సంక్షేమ కింద 19,987 మంది విద్యార్థులు ఉండగా 18,293 మందికి 13.08 కోట్లు, కాపు సంక్షేమ కింద 2,088 మంది విద్యార్థులు ఉండగా 1,972 మందికి 1.55 కోట్లు, ఈబిసి కింద 4,850 మంది విద్యార్థులు ఉండగా 4,511 మంది తల్లుల ఖాతాలకు 4.26 కోట్లు, ముస్లిం మైనార్టీ కింద 3,720 మంది విద్యార్థులు ఉండగా 3,413 మంది తల్లుల ఖాతాలకు 2.44 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీ కింద 102 మంది విద్యార్థులు ఉండగా 92 మంది తల్లుల ఖాతాలకు 0.07 లక్షల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారన్నారు. నాడు - నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారని, విద్యార్థులకు మంచి భోజనాన్ని అందిస్తూ వారికి యూనిఫామ్, బూట్లు, టై, బెల్ట్ అందిస్తున్నారని తెలిపారు. విద్యకు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారని, విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు 27.82 కోట్ల మెగా చెక్‌ను జిల్లా కలెక్టర్, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, వికలాంగుల సంక్షేమశాఖ శాఖ ఎడి రసూల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఎం.సాయిసుబ్బారావు

### ఉన్నత చదువుకు ఇబ్బంది లేకుండా పోయింది

ఉన్నత చదువుకు ఇబ్బంది లేకుండా పోయిందని జగనన్న విద్యాదీవెన లబ్దిదారుడు ఎం.సాయిసుబ్బారావు పేర్కొన్నారు. తాను శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యను అభ్యసిస్తున్నానన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో అండగా నిలుస్తున్నారన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు.

# రైతుల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్న వైసీపీ ప్రభుత్వం

- న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇసుక రీచ్‌ను నిలిపివేయించాం
- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి



రైతులతో కలిసి అక్రమ ఇసుక రవాణా స్థలాన్ని పరిశీలిస్తున్న పెరుమాళ్ళ



అక్రమ ఇసుక రవాణా స్థలంలో టిడిపి శ్రేణులతో పెరుమాళ్ళ

**పామిడి, ఆగస్టు 28 ప్రభాతవార్త**
రైతుల సంక్షేమమే మా లక్ష్యం అని అధికారాన్ని చేపట్టిన వైసీపీ ప్రభుత్వం వారి రక్తాన్ని జలగల్లా పీలుస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ ద్వజమెత్తారు. మండల పరిదిలోని తంబళ్ళపల్లి శివారు ప్రాంతంలోని పాలకులు ప్రజాప్రతినిధులు కలిసి అక్రమంగా ఇసుక రవాణా చేసిన ప్రాంతాన్ని సోమవారం సాయంత్రం టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ సందర్శించారు. రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాలు, ఊట కాలువలు ఉన్నటువంటి ప్రాంతాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని పలుమార్లు పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేపట్టినా ఫలితం లేకపోవటంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి హైకోర్టు ఆదేశాలతో ఇసుక రీచ్‌లను నలిపివేయంచటం జరిగిందని గుర్తు చేశారు. ప్రకృతి సహజ సంపదైన ఇసుకను కొల్లగొట్టి కోట్లను దండుకున్న ఇసుకాసురుల నుండి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని విన్నవించినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద ఊట కాలువలు, రైతుల పంటపొలాలు, నది, వాగుల పరివాహక ప్రాంతాలు ఉన్నాయని ఇసుకను అక్రమంగా తరలించటం ద్వార భూగర్భజలాలు అడుగంటిపోతాయని, అధికారయంత్రాంగం వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తోందని తద్వార మా పరిస్థితి అగమ్యగోచరమేనని వంకరాజుకాల్వ, తంబళ్ళపల్లి, పామిడి రైతులు మా దృష్టికి తీసుకురావటంతో వారి పక్షాన మేము ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి మూడు ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌లను నిలిపివేయించామని తెలియజేశారు. మా సంక్షేమాన్ని గాలికొదిలిన ముద్దులరెడ్డి జగన్‌రెడ్డి మాకొద్దని చెబుతున్న రైతాంగం వైసీపీ ప్రభుత్వాన్ని చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని అన్నివర్గాల ప్రజలు ఆయన పక్షాన ఉనా న్నరని రాబోయేది టిడిపి ప్రభుత్వమే అని అశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రకృతి సహజసంపదను కొల్లగొట్టిన ఇసుకాసురుల నుండి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ హెచ్చరించారు. టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నా అధికారులకు పోలీసులకు కనపడలేదా

- ఉమామహేశ్వరనాయుడు
- ప్రజల పక్షాన పోరాడుతుంటే పోలీసులు అడ్డుకోవడం న్యాయమా
- అనుమతులు వుంటే రాత్రికి రాత్రే రీచ్ కాళీ ఎందుకు చేశారు



సీఐతో మాట్లాడుతున్న ఉమా

**బ్రహ్మసముద్రం, అగస్ట్ 28 ప్రభాతవార్త,**
మండలంలోని బుడిమేపల్లి దగ్గర ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తున్నారన్న సమాచారంలో తెదేపా మండలకన్వినర్ కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహిస్తామని ముందేతెలిసి రాత్రికి రాత్రే రీచ్‌లోని ఇటాచ్ టిప్పర్లు కాళిచేసి ఎందుకు వెళ్ళారని కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు కార్యకర్తలతో కలిసి అక్రమంగా తరలిస్తున్న వారిని అడుకోవాలని రీచ్‌దగ్గరకు వస్తున్న ఉమాను పోలీసులు ధర్నాకు అనుమతులు లేవంటు అడ్డుకోవడంపై మండిపడ్డ ఉమా మంత్రికి తెలియకుండా అమేఇలాకాలో ఇసుక దోచుకోవం ఎంటని అన్నారు. మంత్రి కనుసన్నల్లోనే ఇసుక కర్రాటకాకు తరలిస్తున్నారని అన్నారు. అధికారులను సమాదానం అడితే పొంతనలేని సమాదానం చెప్తున్నారని అన్నారు. ఇసుక తరలిస్తున్నా విషయం తమకు తెలియదని అనడం విడ్డూరంఅని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతుంటే పోలీసులు అడ్డుకోవడంపై పోలీసులు మంత్రికొమ్ముకాస్తున్నారని కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం ఇసుక కావాలని వెళ్తే పోలీసులు కేసులు పెడతాలు అలాంటిది నెలరోజులుగా ఇసుక అక్రమంగా తరలిస్తున్నా పోలీసులకు, అధికారులకు కనపడలేదా అని అన్నారు. మైనింగ్ అధికారులు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే అధికారులు ఫోన్ లిఫ్టచేయకుండా తప్పించుకొంటున్నారని మండిపడ్డారు. రైతులకు ఈ సంవత్సరం వర్షాలులేక భూగర్భ జలాలు అడుగంటి పోతాయని మంత్రికి తెలియదా ప్రజలకు రైతులకు తెదేపా ప్రభుత్వం అండగావుంటుందని అక్రమంగా ఇసుక తరలించేవారిని కార్యకర్తలు అడ్డుకోవాలని చూచించారు. మంత్రి అక్రమ ఇసుక తరలింపుపై వివరణ ఇవ్వాలని అన్నారు.



వారం రోజుల క్రితం ఇసుకను తరలిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలి



జిల్లా వైద్యశాఖ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఆగస్టు 28, ప్రభాతవార్త**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలు సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరగాలనే అంశంపై సమీక్షా సమావేశంను జిల్లా వైద్యాధికారులతో కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓ తిప్పేంద్రనాయక్, వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలోని వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు మరింత మెరుగుపడాలన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించారు. గర్భవతి అయిన మూడు నెలల తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సాధారణ ప్రసవం హైరిస్క్ అనేది గుర్తించి సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులతో సంప్రదించాలన్నారు. ప్రతి గర్భవతు వివరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని, వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం సజావుగా జరుగుతుందన్న నమ్మకం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాలపై ఆశా, ఎఎన్ఎం ద్వారా అవగాహనకార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న అపోహలను తొలగించాలన్నారు.

## సామాన్యుడికి సువర్ణ అవకాశం



అశ్వర్థనాయక్‌ను సన్మానిస్తున్న నలంద కళాశాల యాజమాన్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త**
దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా అనంతపురం నగరానికి చెందిన చందే అశ్వర్థనాయక్‌ను నియమించి సామాన్యునికి సువర్ణ అవకాశం కల్పించింది. టిటిడి చరిత్రలో బంజారాలకు ప్రాధాన్యత కల్పించడం ఇది మొదటిసారి అని అశ్వర్థనాయక్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పెనుకొండ మండలం గొనిపేట తండాకు చెందిన అశ్వర్థనాయక్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా రైల్వేశాఖలో 1976లో ఉద్యోగాన్ని పొంది అనంతపురం, కడప జిల్లాల్లో వివిధ హోదాల్లో పనిచేసి అనంతపురం రైల్వేస్టేషన్ సీనియర్ మేనేజర్‌గా పదవీవిరమణ పొందారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తూ ప్రస్థానాన్ని కొనసాగించారు. అలాగే ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా తన సేవలను రాష్ట్రస్థాయిలో విస్తరించారు. జిల్లా దిశ కమిటీ సభ్యునిగా మహిళా సమస్యలపై పోరాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో తనకు శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందని ఆయన పేర్కొన్నారు. బంజారా జాతికి ఇంతటి ప్రాధాన్యతను ఇచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తమ జాతి ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారన్నారు. కడప రైల్వే స్టేషన్ మేనేజర్‌గా పనిచేసే సమయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా వున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ఏర్పడిన పరిచయం, సేవాభావం వెరసి టిటిడి బోర్డు సభ్యునిగా సిఎం అవకాశం కల్పించారన్నారు. బోర్డు సభ్యునిగా తిరుమలలో వున్న హథిరాంజీ మఠం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. అనా ్యక్రాంతమైన హథిరాంజీ మఠం ఆస్తుల స్వాధీనానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్‌ను నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది పిజి విట్టల్, నలంద కళాశాల అధ్యాపక బృందం ఇతర వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు.

## మనస్సాక్షిగా ఓటేయండి.. మరోసారి గెలిపించండి..!

- ప్రజలకు వైకాపా ఎమ్మెల్యేల విజ్ఞప్తి
- పెద్దారెడ్డి ప్రజాసంక్షేమ యాత్ర ముగింపు సభలో జనహోరు



పెద్దారెడ్డి పాదయాత్రకు జన హారతి



వేదికపై ఆసీనులైన వైకాపా అగ్రనాయకులు

**తాడిపత్రి,ఆగస్టు28,ప్రభాతవార్త**
తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకు మంచి చేశాడని నమ్మితేనే తమ పార్టీకి ఓటేయాలని, మనస్సాక్షిగా ఓటేసి మరోసారి తమ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, శంకరనారాయణలు ప్రజలను కోరారు. వారం రోజుల పాటు యాడికి మండలంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్ర ముగింపు సభకు హాజరైన పలువురు ఎమ్మెల్యేలు పలు అంశాలపై ప్రసంగించారు. యాడికిలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ముంగిట సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజా స్పందన వెల్లువెత్తింది. ఈ సందర్భంగా యాడికి మండలంలో నవరత్నాలు పథకాల కింద వివిధ వర్గాల వారికి అందించిన సంక్షేమ ఫలాల వివరాలను వేదికపై పార్టీ స్పోక్స్ పర్సన్ కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజలనుద్దేశించి మొదట ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ప్రసంగించారు. ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు నేరుగా అందిస్తూ అవినీతికి చోటు లేకుండా రాష్ట్రాన్ని పాలిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, జేసీ అహంకారానికి, అవినీతి, అక్రమాలకు అడ్డునిలిచి, ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తిపలికి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ముగింపు సభకు హాజరై మద్దతు తెలిపిన వారిలో

ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, శంకర నారాయణ, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నాయకులు హరీష్ యాదవ్, వీరాంజినేయులు, యాడికి ఎంపీపీ ఉమాదేవి, బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, సర్పంచులు అనురాధ, సంజీవరాయుడు, పద్మనాభరెడ్డి తదితరులు ఉన్నారు.

### :తెదేపా నాయకులు సిగ్గు విడిచి బతుకుతున్నారు..!-కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిపత్రి నియోజకవర్గంలోని తెదేపా నాయకులు సిగ్గువిడిచి బతుకుతున్నారని, దాదాపు 30 ఏళ్ల పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలను అణచివేసి, ఆస్తులు ధ్వంసం చేసి ఎదిగిన జేసీ సోదరులను తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు నెత్తిన పెట్టుకొని ఊరేగుతున్నారని, ఇంతకంటే సిగ్గుపడే విషయం మరొకటి ఉంటుందా అని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో చిచ్చుపెట్టి తమ పబ్బం గడుపుకునే జేసీ ప్రభాకర్‌రెడ్డి కొత్త కొత్త వేషాలతో జనాల మధ్యకు వస్తున్నాడని, 30 ఏళ్లలో ఏనాడూ జనం గురించి ఆలోచించని జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రస్తుతం తాడిపత్రి వీధుల్లో తిరుగుతూ ప్రజలే దేవుళ్లని, తాడిపత్రిని రక్షించుకోవాలని నాటకాలడుతున్నాడని ఆయన విమర్శించారు. అవినీతికి తావులేకుండా సమాజంలో పేదరిక నిర్మూలనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి వైసీపీకి అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు. మనిషి సాయం లేకుండా నడవలేని నీవు మా చిన్నాన్నకు పాడికడతానని చెప్పడం హాస్యాస్పదంగా

మిగతా 4లో...

# రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం

- హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక



సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక

**లేపాక్షి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక పేర్కొన్నారు. సోమవారం నాయనపల్లి గ్రామంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో కలిసి గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఒక్కో కుటుంబానికి నాలుగేళ్ల కాలంలో అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. రాజకీయ, పార్టీలు, కుల, మత, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందచేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి దూసుకపోతున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు వసుంధర, వైస్‌ఎంపిపి లీలావతి, సింగిల్‌విండో అధ్యక్షులు శంకరప్ప, మాజీ సర్పంచు నాయనపల్లి తిప్పన్న, కంచిసముద్రం ఎంపిటిసి ఆదినారాయణ, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, ఎంపిటిసి బోర్ల అంజనరెడ్డి, తిప్పన, జయశంకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, బైరాపురం రవీంద్రారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, ఫక్రుద్దీన్, చోళసముద్రం శ్రీనివాసులు, కంచిసముద్రం గోపాలప్ప, నాగేపల్లి శంకర్‌రెడ్డి, మైనార్టీ సెల్ ఇర్ఫాన్, లేపాక్షి నాసిర్, మాజీ సర్పంచు గంగప్ప, వైసిపి ముఖ్యనాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, ఇతర అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పాల్గొన్నారు.

# స్పందనలో అధికారులు లేక వెలవెల



ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న శెట్టూరు మండల స్పందన కార్యక్రమం

**శెట్టూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ ఆఫీస్‌లో ప్రతి సోమ వారం జరిగే స్పందన కార్యక్ర మానికి మండలం లోని పలు శాఖలకు సంబంధించిన అధికారులు ఎవరు కూడా హాజరు కాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఆరోగ్య శాఖ వారు, ఉపాధిహామీ ఏపిఓ మినహా ఎవ్వరు కూడా స్పందన కార్యక్రమానికి హాజరు కాలేదు. ప్రజలు మాత్రం వచ్చి ఏ అధికారి రాకపోవడంతో వెల తిరిగి వెళ్లడం జరిగింది. స్పందన కార్యక్రమానికి ప్రతి ఒక్క అధికారి హాజరవుతారని, ఏదైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కారం అవుతాయని నమ్మి మండలంలోని ప్రజలు కార్యాలయం దగ్గరికి వస్తే ఇక్కడ మాత్రం ఏ ఒక్క అధికారి కూడా సరైన సమయానికి హాజరు కాకపోవడంతో నిరాశతో ప్రజలు వెనక తిరిగి వెళ్లడం జరుగుతుంది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఇలాంటి పరిస్థితులు మళ్ల పునరాగం కాకుండా చూసుకోవాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## సత్యసాయి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్చుత్ ప్రసాద్



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** పట్టణంలో స్థానిక సత్యసాయి త్రాగు నీటి పథకం పంప్ హౌస్ నుంచి తహ శీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడు తూ.. సత్యసాయి నీటి పథకం ద్వారా సుమారు వెయ్యి గ్రామాలకు, 10 లక్షల జనాభాకు 572 మంది కార్మికులు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారు. అయితే ఇలాంటి తాగునీటి పథకానికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం దారుణం దీని ద్వారా కార్మికులకు 5 నెలల నుంచి జీతాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అనేక సార్లు సమస్యలను పరిష్కరించండి అంటూ అధికారులకు తెలిపినా ఏ ఒక్కరూ స్పందించకపోవడతంఓ 25వ తేది నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగింది. ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ సమస్య గురించి పట్టించుకోకుండా ఇలా కార్మికులను కడుపుకొట్టడం దారుణం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని తాగునీటి పథకానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాం లేని పక్షంలో కార్మికులతో కలిసి ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తాం అని తెలియజేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి, హనుమంతరాయుడు, వన్నూరప్ప, అజమ్ తుల్లా, రామకృష్ణ, వీరన్న, ఎర్రిస్వామి, లక్ష్మమస్వామి, శివన్న, గంగన్న, రామచంద్ర, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు చల్లా లలితకుమారి సేవలు చిరస్మరణీయం



చీరలు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు చల్లా లలితకుమారి సేవలు చిరస్మరణీయం అని వక్తలు పేర్కొన్నారు. ఆమె 21వ వర్ధంతి సందర్భంగా పేదలకు చీరలు, వస్త్రాలు పంపిణీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, ఆమెసేవలు చిరస్మరణీయం. స్థానిక సిఅండ్ఐ జియం చర్చ్‌లో పేదలకు చీరలు , వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె కుమార్తె టీచర్ చల్లా విద్యుర్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ఆమె భర్త జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులుచల్లా రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, విశ్రాంత డిఎంహెచ్ఓ డాక్టర్‌చింతన్న, డాక్టర్‌రాయలు,రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తూ నార్త్ ఎలిమెంటరీ పాఠశాల హెడ్‌మిస్ట్రెస్‌గా ఎంతోమంది విద్యార్థులకు చదువులు చెప్పి, అనాథ, పేద పిల్లల చదువులకు సహాయం చేసి, ఉత్తమ ఉపాధ్యాయినిగా, పాల్‌రాజు, మెర్సి రాణి లాంటి వారితో పని చేయడం విశేషమని ఆమె కుమార్తె, కుమారుల, భర్త సమాజసేవలో ఉండడం విశేషం ని కొనియాడారు. ఆమె సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. 40 మందికి పైగా వృద్ధ మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓబుళరాజు, కుమారుడు జిపికల్‌డైరెక్టర్ కిరణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నాణెం విడుదలపై సంబరాలు



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు నందమూరి తారకరామారావు శతజయంతిని పురస్కరించుకుని 100 రూపాయల స్మారక నాణెం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆవిష్కరించారు. దీంతో పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 100 రూపాయల నాణెంపై ఎన్‌టిఆర్ ప్రతిమ ముద్రించడం తెలుగు ప్రజలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, రామాంజనమ్మ, ఆర్‌ఎంఎస్ షఫి, కొల్లకుంట అంజనప్ప, చంద్రమోహన్, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమ పథకాలపై ప్రచారం

-మైనార్టీల సమావేశంలో వేణురెడ్డి



మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నేత వేణురెడ్డి

**హిందూపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్ ముస్లిం మైనార్టీల కోసం పెద్దఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహించి తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసిపి నేత గుడ్డంపల్లి వేణురెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే గని, మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, ఆసిఫుల్లా, షాజియా, సిపిసి సాదిక్, తదితరులు హాజరయ్యారు. వేణురెడ్డి మాట్లాడుతూ గడపగడపకు ముస్లిం అనే పేరుతో కార్య క్రమం అన్ని వార్డుల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మైనార్టీలకు అందుతున్న ఫలాలను వివరించడం, వార్డు అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలను మాట్లాడడం, ముస్లింల నుండి సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ముతవల్లి దలహాఖాన్,అంజాద్,అన్సర్,హుమయూన్, ఆటోనగర్‌అధ్యక్షులు ఇస్మాయిల్, మాజీ కౌన్సిలర్ సమీవుల్లా, జెహీర్, డాల్ఫిన్ ముస్తఫా, పాల్గొన్నారు.

**వైసిపి జిల్లా కమిటీలో ప్రాధాన్యత :** వైసిపి సత్యసాయి జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయగా ఇందులో హిందూపురంకు ప్రాధాన్యత లభించింది. జిల్లా ప్రధాన కార్యదర్శి వాల్మీకి లక్ష్మినారాయణ, కార్యదర్శి ఇలియాజ్, సభ్యునిగా కొత్తపల్లి శ్రీనివాసరెడ్డిని నియమించారు. తమకు పదవులు వచ్చేలా కృషి చేసిన వైసిపి నేత గుడ్డంపల్లి వేణురెడ్డికి వారి కృతజ్ఞతలు తెలిపారు.

# పూజల్లో పాల్గొన్న వైసిపి ముఖ్యనేతలు



వ్రతం నిర్వహిస్తున్న హనుమంతరెడ్డి దంపతులు

**హిందూపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :** వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంతరెడ్డి స్వగ్రామం కొటిపిలోని తన నివాసంలో సోమవారం శ్రీసత్య నారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ పూజల్లో ఆ పార్టీ ఇన్‌చార్జ్ దీపిక, ఆమె భర్త గుడ్డంపల్లి వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి దంపతులు,



హాజరైన వైసిపి నేతలు

సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మధుమతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, లేపాక్షి, హిందూపురం కన్వీనర్లు నారాయణ స్వామి, శ్రీరామిరెడ్డి,ఎస్‌డిజిఎస్ కళాశాలకరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్, మున్సిపల్‌కౌన్సిలర్లు, నాయకులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

# వైసిపి నాయకుని జన్మదిన వేడుకలు



వేడుకల్లో ఎంహెచ్ రామాంజి

**హిందూపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :** వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వైసిపి నేత ఎంహెచ్ రామాంజి జన్మదిన వేడుకలను ఆయన మద్దతుదారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మేలాపురం తెలుగుతల్లి విగ్రహం సమీపంలో తమ నాయకుడు రామాంజి ఫెక్సీలను ఏర్పాటు చేయగా అక్కడే కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మద్దతుదారులు భారీ పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. కాగా పెద్దఎత్తున బాణసంచా పేల్చి వారు సంబరాలు చేసుకున్నారు.

# ఉపాధ్యాయుడు బద్వేనాయక్‌కు ఘన సన్మానం



ఉపాధ్యాయుని సన్మానిస్తున్న జడ్పిటిసి

**శెట్టూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :** జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమి నుంచి విశిష్ట సేవా పురస్కారం అందుకున్న శెట్టూరు మండలంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు, బద్వేనాయక్‌ని సన్మానించుకోవటం చాలా ఆనందంగా ఉంది. మా ఆహ్వానాన్ని మన్నించి మా ఇంటికి రావటం చాలా సతోషంగా ఉంది. మీ సేవలు మరింత విస్తృతం అవ్వాలని కోరుకుంటూ మరింత గుర్తింపు, గౌరవం పొందాలని మీ సేవలు మరింత విస్తృతం అయ్యే ఆర్థిక పరిస్థితి మీకు సిద్ధించాలని మనసారా కోరుకుంటూ మిమ్మల్ని మీ సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన ఎన్టీఆర్

- తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రధాని మోడీ - నాణ్యంపై ఎన్టీఆర్ ముఖచిత్రాన్ని ముద్రణపట్ల సంతోషం వ్యక్తం చేసిన బిజేపి



రాయదుర్గం పట్టణ బీజేపి అధ్యక్షుడు వడ్డే అంబాజీ రావు

**రాయదుర్గం,ఆగస్టు 28,ప్రభాతవార్త:** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సారథి దగ్గుపాటి పరందేశ్వరి చొరవతో న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవనంలో ఏపి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి,తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టినటువంటి గొప్ప నేత,సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా వెలిగిన కథానాయకుడు,విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామా రావు ముఖ చిత్రాన్ని 100 రూపాయల నాణ్యంపై ముద్రించి రాష్ట్రపతి భవనంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మాదుగా ఆవిష్కరియడం పట్ల రాయదుర్గం పట్టణ బీజేపి అధ్యక్షుడు వడే అంబాజీ రావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్టీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది.ఇది తెలుగు వారు మరచిపోలేని ఘటన.ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవం నిలబేడితే,తెలుగు ప్రజలకు సముచిత గౌరవం కల్పించి నరేంద్ర మోడీ తెలుగు ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలచి పోయారు.ఈ సంఘటనపై తెలుగు ప్రజలు అందరూ ప్రధాని మోడికి కృతజ్ఞత తెలపాల్సిన ఆవసరం ఎంతైనా ఉంది.

# మూడు వాలెంటీరు పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించిన ఎంపిడీఓ



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఎంపిడీఓ

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 28 ప్రభాతవార్త, :** మండలంలోని వేపుల పర్తి2, బ్రహ్మముద్రం, పిల్లలపల్లి గ్రామాలలో కాళీగావున్న 3 వాలెంటీరు పోస్టులకు సోమవారం ఎంపిడీఓ దాసానాయక్ ఇంటర్వ్యూ నిర్వహించారు.ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థుల సర్టిఫికేట్‌ను పరిశీలాంచి ప్రభుత్వ సంక్షేమ ఫలాలపై వారికివున్న అవగాహనను పరిశీలిచారు.

# మాజీ ఎమ్మెల్యే విశ్వ చొరవతో..

-16 సంవత్సరాలుగా ఆగిన ఇందిరమ్మ ఇళ్లకు మోక్షం



పెరిగిన కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

**విడనకల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక ఎస్‌సి కాలనీకి పక్కన సర్వేనెంబర్ 540 బి1లో 3.47 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసి ఎస్‌సి సామాజిక వర్గాల వారికి 2007లో ఒక్కొక్కరికి రెండు సెంట్ల స్థలం చొప్పున దాదాపు వంద మందికిపైగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అయితే సరైన రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయక పోవడంతో అక్కడ ప్రజలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా లేఅవుట్ మార్చాలంటూ అప్పటి అధికారులకు మొరపెట్టుకున్నారు. అయితే గత 16 సంవత్సరాల నుండి అధికారులు ఎవరు పట్టించుకోలేదు. అక్కడ ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారుల ఆకాంక్షగా మిగిలిపోయిన ఇళ్ల పట్టాలు పంపిణీకి సంబంధించిన సమస్యను గడపగడపలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి కాలనీవాసులు, మండల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు తీసుకెళ్లారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే 16 ఏళ్లుగా దట్టంగా పెరిగిన చెట్లను తొలగింపు చేసి చదును చేసి లేఅవుట్‌ను సిద్ధంగా చేయాలంటూ ప్రజాప్రతినిధులు, మండల అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా సోమవారం తహశీల్దార్ ఈరమ్మ పాత లేఅవుట్‌ను పరిశీలించారు. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జెసిబిల సాయంతో చెట్లను తొలగించారు. త్వరలోనే మూడున్నర ఎకరాలను చదును చేసి లేఅవుట్ సిద్ధం చేసి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో దాదాపు 150 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని ఎంపిపి కరణం పుష్పావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి, జెడ్‌పిటిసి హనుమంతు, వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, జిల్లా ఎస్‌పి సెల్ నాయకులు సుంకన్న, స్కూల్ కమిటీ చైర్మన్ గిరిబాబు, మండల యువనాయకులు దేశాయి సిద్ధార్థ, కో ఆప్షన్ మెంబర్ లతీఫ్, ఉపసర్పంచు ఓబులమ్మ, సచివాలయం కన్వీనర్ నాగరాజ్, ఎర్రిస్వామి, సత్తి, గృహసారథులు, నాగరాజు, ఉల్లిగన్న, శివశంకర్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యంగా అంధ క్రికెటర్ దీపిక టి.సి

- అస్ట్రేలియా జట్టుపై విజయంతో హర్షం



దీపిక

**అమరావురం,ఆగస్టు 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంబాళహట్టి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ చిక్కతిమ్మప్ప, చిత్తమ్మలకు జన్మించిన దీపిక అందుల భారత మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికైనందున గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లాండ్ లోని బర్మంగ్ హోమ్‌లో జరిగిన భారత్, అస్ట్రేలియా అందుల క్రికెట్ మహిళా క్రికెట్ మ్యాచ్ నందు తలపడగా ఇందులో భారత జట్టు విజయం సాధించింది.ఆంధ్ర,కర్ణాకట సరిహద్దున మండలానికి చెందిన గ్రామం తంబాలహట్టిలో 50 ఇళ్లుఉన్నా కూడా కన్నడ భాష పాఠశాలలో పిల్లలను చదివిస్తున్నారు. అందులో పాఠశాలలోచదివిన దీపిక ప్రస్తుతం కుణిగల్ నందు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ భారత అందుల మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికైనది.కూలీ పనులు చేసే కుటుంబంలో పుట్టిన మట్టిలో మాణాక్యంగా దీపికా ఎదిగినట్లు గ్రామ ప్రజలు హర్షిస్తున్నారు.

# ప్రారంభానికి ముందే పగుళ్లు .. అధ్వానంగా భవనం

**అగళి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో డిఆర్‌డిఏ ఐకెపి స్త్రీ శక్తి భవనాన్ని గత ఐదేళ్ల కిందటే నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇంకా చిన్నా చితక పనుల నెపంతో ఆ భవనాన్ని ప్రారంభించలేదు. ప్రారంభించక ముందే భవనం కిటికీలు ధ్వంసం అవ్వడం, గోడలు బీటలు వారడం, అందులో ఉన్న ఇతర సామాగ్రి అధ్వాన స్థితికి చేరుకుంది. మహిళలు ప్రతి నెలా, ప్రతి వారం అక్కడ సమావేశాలు నిర్వహించడం, వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి వెలుగు అధికారులు స్త్రీలకు అవగాహన కల్పించాలి. అలాంటి సమావేశాల నిర్వహరణకు స్త్రీ శక్తి భవనాన్ని లక్షలు పెట్టి నిర్మించారు కానీ అది నిరుపయోగంగా ఉంది. ప్రారంభానికి ముందే పగుళ్లు పడ్డాయి. లక్షలాదిరూపాయల ప్రజాధనాన్ని వ ఎచ్చించి నిర్మించారు కానీ ఇంత వరకు ప్రారంభించకపోవడంతో స్త్రీలు ఇబ్బంది పడుతున్నారు. చిన్ని చితక పనులు పూర్తి చేసి స్త్రీ శక్తి భవనాన్ని ప్రారంభించాలని మండలంలోని మహిళా గ్రూపు సభ్యులు కోరుతున్నారు.

# రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం

**కొత్తచెరువు,ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువు సమీపంలో పెనుకొండ రహదారిపై ఏర్పాటు చేసిన రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని హెచ్‌ఆర్‌సిసిఐ మండల చైర్మన్ ఎం.వి.పాపన్న తహశీల్దార్ రామాంజనేయ రెడ్డిని కోరారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు తహశీల్దార్‌కు అర్జీ సమర్పించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో అంధకారం నెలకొంటున్నందున పాదాచారులు, సైకిల్‌మీద వెళ్ళేవారు, చుట్టు ప్రక్కల పల్లెల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. కావున మండల మెజిస్ట్రేట్‌గా చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఇక్కడ విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

# పోలీస్ స్పందనలో 41 అర్జీలు

**పుట్టపర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు సోమవారం జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించన స్పందన కార్యక్రమం నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలు 41 అర్జీలను అందజేశారు. ఈ పిటిషన్‌లను జిల్లా ఎస్‌పి స్వయంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలు సావధానంగా విని సంబంధిత అధికారులకు తగిన న్యాయతతో కూడిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. నడవలేని స్థితిలో ఉన్నవారి వద్దకు ఎస్‌పినే స్వయంగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా స్పందన అర్జీలను పరిష్కరించిలని ఎస్‌పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, లీడల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిఐ సతీస్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వీపర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలపుతున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్,ఆగస్టు 28, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ డిమాండ్‌చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో స్వీపర్లు, ఆయాలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేస్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వంతో నాడు-నేడు ద్వారా విద్యావ్యవస్థలోసమూల మార్పులు తెస్తోందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుపనిచేయాలన్న లక్ష్యం హర్షిందగినదేఅన్నారు. అయితే ఆ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారుశుద్ధ్య సిబ్బంది అయిన స్వీపర్లు, ఆయాలకు చాలీచాలనీ జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. స్వీపర్లుకు రూ.6 వేలు, ఆయాలకు రూ.4 వేలు మాత్రమే ఇస్తున్నారని, కనీస వేతనం రూ.21 వేలు అందించాలని డిమాండ్ చేశారు. అందరికీ గుర్తింపుకార్డులు, యూనిఫాంలు మంజూరు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు.

# ఆల్‌ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఆగస్టు 28, ప్రభాతవార్త**



డిఎస్‌డిఓ ఉదయభాస్కర్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం రాష్ట్ర సాధికారత సంస్థ నిర్ణయించిన ఆదేశాను సారం పురుష, మహిళలజట్లను ఎంపిక చేయడం కొరకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఎంపికలను నిర్వహించడం జరుగుతుందని డిఎస్‌డిఓ ఉదయ్‌భాస్కర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల ఆగస్టు 30వ తేదిన సాధికరత సంస్థ 19 రకాల క్రీడాంశాల క్రింద తెలుపబడిన తేదీలలో సవిల్ సర్వీసెస్ ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడా ఎంపికలను నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఎంపిక కాబడిన ఉద్యోగులు గుంటూరు, విజయవాడలలో సెప్టెంబర్ 4 నుండి 8వ తేది వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని, సదరు రాష్ట్ర స్థాయి క్రీడాంశాలను ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం విజయవాడలో అథ్లెటిక్స్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గ్రౌండ్, గుంటూరు నందు జరుపబడునన్నారు. రాష్ట్ర స్థాయి ఎంపిక ఈ నెల 31వ తేది వరకు సదరు జిల్లా ముఖ్య క్రీడా శిక్షకుడు ఉదయ్‌భాస్కర్ సెల్ నెంబర్ 9849421462కు సంప్రదించాలని కోరారు. అంతేకాకుండా ఎంపికల సమయంలో ఉద్యోగులు వారి ఉద్యోగిత గుర్తింపు కార్డును తమ వెంట తీసుకురావాలని, దానితో పాటు ఎవరి క్రీడా పరికరాలు వారే స్వయంగా తీసుకురావాలని తెలియజేశారు.

# కెజిబివిలో నీటిసమస్య పరిష్కరించండి



ఎంపిపికి వినతిపత్రం సమర్పిస్తున్న ప్రిన్సిపాల్ సౌజన్య

**బుక్కపట్నం రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండలంలోని కెజిబివి బాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని మండల ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ కె.వెంకటచౌదరిలకు పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య అందజేశారు. వెంటనే ఎంపిపి స్పందిస్తూ ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ సంబంధిత అధికారులను పిలిపించి దానికి సంబంధించి నివేదికలు ఇవ్వాలని, తాత్కాలికానికి బుక్కపట్నం పంచాయతీ నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మండల పరిషత్ నిధులను విడుదల చేసి 15 రోజులలోపు కొత్తబోర్ వేసి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు.

# ఎన్‌టిఆర్ రూ.100ల నాణ్యం విడుదల పట్ల హర్షం



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెదేపా నాయకులు దృశ్యం

**బుక్కపట్నం రూరల్,ఆగస్టు 28, ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరిట రూ.100ల నాణ్యం విడుదల చేయడం పట్ల స్థానిక తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం బుక్కపట్నంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు జంగం వెంకటరాముడు, మైనారిటీ నాకులు సయ్యద్ బాసా, షామీర్, ఎస్‌సి సెల్ మహిళా అధ్యక్షురాలు యశోద, రాయుడు, లావణ్యగౌడ్, బుల్లె సుధీర్, వార్డు మెంబర్ నారాయణస్వామి, నిమ్మకాలయ నారాయణస్వామి, బండి మంజునాథ్, నాగభూషణ, బండి నాగరాజ్, శ్రీరాములు, కుమారు, అంజన మోహన్, శ్రీధర్, బైపాస్ కేశవ, హనుమంతు, కేశవ, నారాయణస్వామి, రాజు, మహేష్, మధు, కృష్ణ తదిరతులు పాల్గొన్నారు.

# నోటీసులు జారీ చేసిన కొనసాగుతున్న శ్రీచైతన్య ప్రైమరీ స్కూల్

**కొత్తచెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీచైతన్య పాఠశాలలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకపోయినా ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తుండడం పలు విమర్శలకు దారి తీస్తోంది. మండల విద్యాధికారి-1 జాన్ రెడ్డప్ప ఆగస్టు 5వ తేదిన శ్రీచైతన్య పాఠశాలను పర్యవేక్షించి ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఆ తరగతి గదులను సీజ్ చేసి నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ కళాశాల యాజమాన్యం ఇవేమీ లెక్క చేయకుండా యధేచ్ఛగా తగరతులు నిర్వహించు కుటుండడం పట్ల పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ పాఠశాల యందు అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు పలువురు తల్లిదండ్రులు తెలియజేశారు. ఇలా అనుమతి లేని తరగతులను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్థానికంగానే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఉన్నప్పటికీ, అధికారులు ఉదాశీన వైఖరి చూపిస్తుండడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

03ATP28_03ATP28.qxd 28-08-2023 PM 10:59 Page 1



# కార్పోరేట్ ఆహారం మాయలో సమాజం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆదునిక సమాజం కార్పోరేట్ ఆహారం మాయలో కూరుకుపోతోందని కృషిరత్న పద్మశ్రీ డాక్టర్ ఖదర్‌వలి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బాటనీ విభాగం, పర్యావరణ క్లబ్ సోమవారం సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మనం తీసుకునే ఆహారంలో అనేక రకాల విషపూరిత పదార్థాలు ఉంటున్నాయని, తద్వారా అనేక రకాల జబ్బులు వస్తు న్నాయని తెలిపారు. వరి, గోదుమ, చెక్కెర వంటి వాటిని వదిలేస్తే మనం ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేవన్నారు. దీని స్థానంలో మన సంప్రదాయ తృణ ధాన్యాలను తీసుకోవాలన్నారు.

పుట్టబోయే పిల్లల్లో అనేక రకాల సమ స్యలు రావడానికి కారణం మనం తీసుకునే ఆహారమన్నారు. అలాగే మనం తీసుకునే ఆహారం వలన యువతలో వీర్య కణాల వృద్ధి తగ్గుతోందన్నారు. తద్వారా సంతోనోత్పత్తి బాగా తగ్గుతోందన్నారు. జపాన్‌లో 10వేల మంది చనిపోతే 700 మంది మాత్రమే పుడుతున్నారని తెలిపారు. ఆడ పిల్లల్లో జరుగుతున్న అనేక మార్పులకు, గైనకాలజీ సమస్యలకు కారణం వారు రోజు తీసుకుంటున్న పాలు అని ఆయన చెప్పారు. పాలు తీసుకోవడం 6 నెలలాటు ఆపేస్తే గైనకాలజీ సమస్యలే నేవి ఉండవన్నారు. ఈ నాటి ప్రపంచం విజ్ఞానం పేరుతో మానవ జాతి నిత్యం తీసుకునే ప్రతి దానిని వ్యాపారం చేస్తోందన్నారు. ప్రస్తు తం విజ్ఞానం సరియైన దారిలో వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీవీ ప్రకంఎనలు, కార్పోరేట్ మాయ జాలానికి మోసపోవద్దని, కేవలం మన సంప్రదాయ ఆహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పరిస్థి తుల్లో మన ఆహార అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యత పెరగాల్సిన ఆవశ్య కత ఉందని తెలిపారు. తర్వాత ఖాదర్‌వలిని సన్మా నించారు. కార్యక్రమంలో పర్యావరణ క్లబ్ కన్వీ నర్ డాక్టర్ బి.మనోహరరెడ్డి, వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఇ.శ్రీదేవి స భ్యులు డాక్టర్ డి.రఘురాములు, వైస్ ప్రిన్సిపాల్ శశాంక్‌మౌళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అనే అంశం అనే కార్యక్రమంలో వక్తలు

# నగరంలో రోడ్లు డ్రైనేజీ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత
## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త

నగరంలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 18వ డివిజన్ పరిధిలోని గుల్జార్ పేటలో సాధారణ నిధులు రూ.32.50 వ్యవయంతో చేపడుతున్న సిమెంట్ రోడ్ పనులను సోమవారం నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఈ సందర్భంగా మేయర్ వసీం సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. నగరంలో ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అదే విధంగా డ్రైనే జీలు కల్వర్టులను అవసరమైన పనులు వేగవంతంగా జరుగుతున్నా యన్నారు. అదే విధంగా డ్రైనేజీలు కల్వర్టులను అవసరమైన ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేస్తూ పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. నగరంలోని అన్ని డివి జన్ లలో 15వ ఆర్థిక నిధుల తో పాటు, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయంకు విడుదలైన రూ. 20 లక్షల నిధులను వెచ్చి ంచి అభి. వృద్ధి కార్యక్రమాలు వేగవంతం గా చేపట్టడం జరుగుతోందన్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి కృషి తో తమ పాలకవర్గ హయాంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో నగర అభి వృద్ధి జరు గుతోందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు ముంతాజ్ బేగం, సైఫుల్లా బేగ్, కమల్‌భూషణ్, డిఈ చంద్రశేఖర్, నాయకులు రత్న మయ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.


రోడ్లను పరిశీలిస్తున్న మేయర్ వసీం

# హక్కులు సాధించుకున్నాం..
## - డిమాండ్ల సాధనకు గట్టిగా కృషి చేస్తున్నాం..- విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఏళ్ల తరబడి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేసి.. కొన్ని హక్కులు సాధించుకున్నాం.. వికలాంగులు ఎంతో కొంత మెరుగైన జీవనం పొందే విధంగా మేము పడిన కష్టం ఫలించింది. ఇంకా అనేక సమస్యల సాధనకు నిరంతరం పోరాడుతున్నాం. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి డిమాండ్‌లు నెరవేర్చు కుంటామనే ఆత్మ విశ్వాసం మాకుంది. ఆ దిశగా ముందుకు పోతామని విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న స్పష్టం చేశారు. సోమవారం 16వ విహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన జిల్లా కేంద్రంలో విహెచ్‌పిఎస్ విద్యార్థి విభాగం, విహెచ్‌పిఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ.. గతంలో వికలాంగుల పెన్షన్ నెలకు రూ.75 మా త్రమే వికలాంగులకు పింఛన్ అందేదన్నారు. ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అ ధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో విక లాంగు లు సంఘటితమై చేసి పోరాటాల ఫలితంగా ప్రస్తుతం 3వేలు పిం చన్ అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ విద్యా ర్థి విభాగం నాయకులు ఎర్రిస్వామి, అశోక్, మారుతి, ఆనంద్, సాయినగర్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి నాగరాజు, రామ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ నాయకులు

# జిల్లాలోని అన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి
## - ఎపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 25వేలు నష్ట పరిహారం అందించాలని ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద అనావృష్టితో ఎండిపోతున్న పంటల రైతులను ఆదుకోవాలని నిరసన తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. వేరుశనగ, పత్తి, ఆముదం, జొన్న, సజ్జ, కొర్ర, ఉలవ, అలసంద తదితర పంటలు జిల్లా వ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో సాగు చేశారని, అయితే సకాలంలో వర్షాలు రాక దాదాపు 50 శాతం పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. ఎండలు విపరీతంగా కాస్తుండటం వల్ల రోజురోజుకు పంటల పరిస్థితి క్షీణించిపోతోందన్నారు. తక్షణమే స్పంది ంచి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వారు తహశల్దారుకు వినతిపత్రం అందిించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, మండల కార్యదర్శి రామాంజినే యులు, భయన్న, వేఖర్, వెంక టరెడ్డి, నారప్ప, లక్ష్మిరంగ య్య, మునిస్వామి, రామసుబ్బారెడ్డి, కుళ్లాయప్ప, రామాంజి, నాగ రాజు, పెద్దన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నేతలు

# ధరలను అదుపు చేయాలి
## - నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి - సిపిఎం నేతలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

సిపిఎం, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరుద్యోగం, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ అఖిలభారత పిలుపు మేరకు ఈ రోజు ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను స్థానిక ఆర్ట్స్ కళాశాల దగ్గర విడుదలచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ప్రజలు పైన ధరల పెరుగుదల దాదాపు నూరు శాతం పెరిగిందని తెలిపారు. బిజెపి అధికా రంలోకి రాకముందు ధరలను అదుపులోకి తీసుకొస్తామని, గ్యాస్ పెట్రోల్, డిజిల్, కరెంటు చార్జీలు ధరలు తగ్గిస్తామని ప్రజలను ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకులు ధరలతోపాటు ప్రజలకు రోజు ఉపయోగపడే గ్యాస్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచిందని తెలిపారు. సిపిఎం పార్టీ ఈ నెల 30వ తేది నుంచి 4వ తేది దాకా ధరలు, నిరుద్యోగం, కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా సమరభేరి మోగించిందని ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారా యణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, వలీ నగర కమిటీ సభ్యులు ఎ న్టీఆర్ శీన, రాజు, వరలక్ష్మి, గఫూర్ ఆటో యూనియన్ నాయ కులు ఆదినారాయణ, శివ, గఫూర్, రామ లింగారెడ్డి, కెవిపి ఎస్ నగర నాయకులు రాజు, అవాజ్ నగర నాయకులు ఇస్మాయిల్, భవన నిర్మాణ కార్మిక సంఘం రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# నెల్లూరులో జరగనున్న ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి
## - ఏఐఎస్ఎఫ్ నాయకులు రమణయ్య, కుళ్లాయిస్వామి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు నెల్లూరు జిల్లాలో సెప్టెంబర్ 12, 13 తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతోంది. దానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆర్ట్స్ కళా శాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్.రమణయ్య విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్. రమణయ్య, ఇ.కుళ్లాయాస్వామిలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వల అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన పోరాటాల కోసం ఈ మహా సభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకుంటారని ప్రకటించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకుని వచ్చి విద్యార్థులను మతత్వంలోకి నెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. డిగ్రీ మూడు సంవత్సరాలు ఉన్న విద్యా విధానాన్ని రద్దు చేస్తూ నాలుగు సంవత్సరాలు కొనసాగించడానికి తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఆనంద్ కుమార్, నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శిలు నారాయణస్వామి, వంశీ నగర నాయకులు మంజు, గణేష్, ఆనంద్, విశ్వ, ఉపేంద్ర, ప్రవీణ్, అజిత్, అరుణ్ కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి

# అనంత జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ,రూరల్ మండల కార్యదర్శి రమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం అనంత రూరల్ మండల తహశీ ల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అనంత జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించే వివిధ కృషి చేయాలని కోరుతూ తహశీల్దార్ శ్రీధర మూర్తికి అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో దాదాపుగా 10 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగుచేసుకోవడం జరిగిందని కానీ అనావృష్టి వలన రైతులు వేసిన పంటలకు సకాలంలో వర్షాలు కురవక వారు వేసిన పంటలు ఎండిపోవడం జరిగిందని కావున వ్యవసాయశాఖ అధికారులు కరువు సహాయక చర్యలు చేపట్టి ఎండిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం అందించే వివిధంగా ప్రభుత్వానికి నివేధికలు పంపలన్నారు. అదే విధంగా రైతులు తీసుకున్న రుణాలను మాఫి చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డు మంజూరు చేసి రైతులకు వర్ధింప చేసే పథకాలు అన్నీ కౌలు రైతులకు వర్ధింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయ కులు నరేష్, ధనుంజయ,గోవింనాయక్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ శ్రీధరమూర్తికి అర్జీ అందజేస్తున్న సిపిఐ నాయకులు.

# స్టాండింగ్ కమిటి ఎన్నిక ఏకగ్రీవమే..!

అనంతపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త

నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటి సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం కానుందని సోమవారం మధ్యాహ్నం వరకు ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ముగింపు ఉండటంతో 5మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేయడం తదుపరి పత్రాలు పరిశీలించగా ఎన్నికల నియమనిబంధనలకు లోబడి ఉండటంలో వాటిని సక్రమమేనని సంబంధిత ఎన్నికల పర్యవేక్షకులు, నగరపాలక సంస్థ కార్యాలయ కార్యదర్శి సంగం శ్రీనివాసులు ధృవీకరించాడు. వివరాల్లోకి వెళితే.. ఎన్నికలు ఈ నెల 31న నిర్వహించాల్సి ఉంది. నగరంలోని 50 డివిజన్లకు గాను 10 డివిజన్లకు ఒక్కొక్కరు చొప్పున 5 మందిని ఎన్నికలు జరపాల్సి ఉండేది. అయితే 5 మంది స్టాండింగ్ కమిటి సభ్యులకు ఎవరూ పోటీ లేనందున ఏకగ్రీవం అయింది. ఈ కమిటీ ఏడాది పాటు కొనసాగుతుంది.

**ఎన్నికైన స్టాండింగ్ కమిటీ సభ్యులు వీళ్ళే :** 22వ డివిజన్ కార్పొరేటర్ కంసల లీలావతి, 50వ డివిజన్ కార్పొరేటర్ గురుశేఖర బాబు, 14వ డివిజన్ కార్పొరేటర్ తరిమెల అబూసలేహా, 46వ డివిజన్ కార్పొరేటర్ ఎం.రాజేశ్వరి, 24వ డివిజన్ కార్పొరేటర్ సంపింగి రామాంజినేయులు. ఈ నెల 31న ఎన్నికల నిబంధన ప్రకారం వీరిని ఏకగ్రీవంగా అధికారులు ప్రకటిస్తారు.

# అనంతపురం జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి
## - రాప్తాడు మండల తహశీల్దారుకి వినతి

రాప్తాడు, ఆగస్టు 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2023 ఖరీఫ్‌లో దాదాపుగా 10 లక్షల ఎకరాలలో వేరుశనగ, పత్తి, ఆము దము, జొన్న, పద్ద, కొర్ర, తదితర పం టలు రైతులు, కౌలు రైతులు సాగు చేయడం జరిగినది, కానీ అనావృష్టి వలన వేసిన పంటలన్నీ సకాలంలో వర్షాలు రాక ఎండిపోతున్నాయి. అందు వలన కరువు సహాయక చర్యలు చేపట్టాలి. అనుకూలాలు ఉన్న చోట ఉమ్మడి స్ప్రింక్లర్ల ద్వారా బోరు బావులున్న రైతులతో మాట్లాడి ఎండిపోతున్న పంట లకు తడులు అందించాలని, లేనిచోట ట్యాంకర్ల నీటి ద్వారా ఉచితంగా రక కత డులు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలి. ఎండిపోతున్న పంట పొలాల రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం అందించాలి. రైతుల తీసుకున్న రుణాలుని మాఫీ చేయాలి. తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. రైతులకు వర్తింపచేసే పథకాలన్ని కౌలు రైతులకు వర్తింపచే యాలని, ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతు సంఘం నాయకులు ఎస్.నాగరాజు, ఆర్.రవీంద్ర, ఎం. చలపతి, పెద్దరాజు, చౌడప్ప, రఫీ తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# సిపిఐ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయండి
## - నిరుద్యోగులను మోసం చేసిన సీఎం జగన్‌ను గద్దె దింపాలి..
## - యువతకు పిలుపునిచ్చిన ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రాన్ని రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం.. అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచేదిశగా 26 జిల్లాల్లో ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ చేపట్టిన బస్సు యాత్రను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో యువజన సంఘం నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర నాయకత్వం బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 3, 4 తేదీల్లో గుడి నుంచి బయల్దేరి గుంతకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురంనగరంలో రోడ్ షోలు, బహిరంగ సభలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలందరూ ఏకం కావాలని కోరారు. సిపిఐ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు సంతోష్‌కుమార్, ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్‌కృష్ణ, సహాయ కార్యదర్శి రాకెట్ల రాము, సింగన మల మండల నాయకులు చాంద్‌బాషా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఐవైఎఫ్ నాయకులు

# అక్రమ సంపాదనతో తిరిగి అధికారాన్ని పొందాలని చూస్తున్న జగన్మోహన్‌రెడ్డి
## - మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్, వైకుంఠం ప్రభాకర్‌చౌదరీ

పామిడి, ఆగస్టు 28 ప్రభాతావార్త

ప్రకృతి సహజ సంపదలను కొల్లగొట్టి అక్రమ సంపాదనతో తిరిగి అధికారాన్ని పొందాలని జగన్మోహన్‌రెడ్డి తహతహలాడుతున్నారని టిడిపి గుంతకల్లు, అనంతపురం నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్, వైకుంఠం ప్రభాకర్‌చౌదరీ మండిపడ్డారు. పాలకులు దనార్జనే ధ్యేయంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారంటూ మండల పరిది లోని తంబళ్ళపల్లి శివారు ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా స్థలాన్ని సోమవారం టిడిపి శ్రేణులతో కలిసి సందర్శించిన మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్, వైకుంఠం ప్రభాకర్‌చౌదరీ వైసీపీ ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఈసందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో ఓటమి తప్పది భావించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అధికారయంత్రాంగాన్ని అడ్డుపె ట్టుకుని ప్రజాప్రతినిధుల ద్వార అక్రమ సంపాదనకు తెరలేపు తున్నారని ఇసుక దందానే అం దుకు నిదర్శనం అన్నారు. భవి ష్యత్తు టిడిపిదే అని చంద్ర బా బు నాయుడు ముఖ్యమంత్రి కావటం తధ్యమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ జిం కల రామకృష్ణ, గుంతకల్లు నాయ కులు తలారి మస్తానప్ప, గుమ్మ నూరు వెంకటేష్, రాయల్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జితేంద్రగౌడ్, ప్రభాకర్‌చౌదరీ.

# నేడు తెలుగు భాషాసభ-పద్యగానం

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు భాషను ప్రజలకు చేరువ చేసిన గిడుగు వేంకటరామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సవ సభ-పద్యగానం కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు యస్‌యస్‌బియన్ కళాశాల వేమన కేంద్రంలో జయప్రదం చేయాలని వేమన ఫౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి కోరారు.

విశ్రాంత ఉపకులపతి కాడా రామకృష్ణరెడ్డి అధ్యక్షతన కొనసాగే ఈ సభలో ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణదేవ రా యల విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య యం.వి.లక్ష్మయ్య పాల్గొం టారు. వక్తలుగా తెలుగు బాషా వికాస ఉద్యమం సంయోజకులు డా. జగర్ల పూడి శ్యామసుందర శాస్త్రి, శ్రీ సత్యసాయి ఉన్నత విద్యా సంస్థ తెలు గు సహాయ ఆచార్యులు గౌడుచెర్వు యమునారాణి ప్రసంగిస్తారు. తెలుగు పద్యగానం ప్రముఖ పద్యగాయకులు, లలిత కళాపరిషత్ అధ్యక్షుల గాజుల వెంకటసుబ్బయ్య చేస్తారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఫౌండేషన్ సభ్యులు భీమిరెడ్డి జానకీ, కృష్ణరెడ్డి షేక్ అబ్దుల్ జలీల్, యరపేట్ లోకన్న, కోలా వెంకటరమణ కోరారు.

# స్పందన కార్యక్రమానికి గైర్హాజరైన అనేక శాఖల అధికారులు
## - స్పందన కార్యక్రమానికి హాజరుకాని వారికి సోకాజ్ నోటిసులు పంపిస్తాం - అనంతపురం తహశీల్దార్ శ్రీధరమూర్తి

అనంతపురం రూరల్,ఆగస్టు 28 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి అనేక శాఖల మండల అధికారులు గైహజరు కావడంతో స్పందనకు వచ్చిన ప్రజాప్రతినిధులు,ప్రజలు అధికారులు లేని స్పందన ఎందుకని వాపోవడం జరిగింది. మండల వ్యాపత్తంగా 20 శాఖల మండల అధికా రులు ఉండగా నేటీ స్పందనకు తహశీల్దార్‌తో కలసి 6 శాఖల అధికారులు హాజరు కావడంతో తహశీల్దార్ అధికారులు గైహజరు అయిన విషయంపై స్పందించి గైహజరైన వారి అందరికి సోకజ్ నోటిసులు పంపిస్తామన్నారు. అనంతరం ఆయన స్పందనకు వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకంచారు. ఈ స్పందన కార్యాక్ర మానికి వివిధ సమస్యలకు గల 5 ఫిర్యా దులు వచ్చాయని ఆయన తెలిపారు. స్పందనలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా వచ్చే స్పందన కార్యక్ర మంలో ప్రతి మండల అధికారి హాజరైయే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.


ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి
## - సాకే నరేష్

అనంతపురం కల్చరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా కార్యాలయంలో సోమవారం విద్యార్థుళ సమావేశం నిర్వహించడం జరిగంది. ఈ సమావేశానికి ముఖ్య అ తిథిగా బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ అధయక్షులు సాకే నరేష్ హాజరై మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా చేస్తోందని దీంతో లక్షలాది మంది ఉన్నత విద్యను అభ్యసించలేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని విద్యా రంగ సమస్య లపైన ఒక నియంతల వ్యవహరిస్తూ ప్రకటనలు తప్ప ఫలితం లేదన్నారు. నాడు-నేడు పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎం.బాషా, ప్రధాన కా ర్యదర్శి గుణవర్ధన్, ఉపాధ్యక్షులు హరి, ఉపాధ్యక్షులు రాము యాదవ్, కార్యదర్శి సాయి, సహాయ కార్యదర్శి షామీర్, ట్రెజరర్ సిద్దార్థల తోపాటు కార్యవర్గ సభ్యులు నవీన్, వినోద్, రోషన్, ఖదిరీప్, సల్మాన్ తదితరులను ఎన్నుకున్నారు.


నూతన కార్యవర్గ సభ్యులు

# కరువు మండలంగా ప్రకటించండి

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అనావృష్టి తో రైతులు పంటలు నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి శింగనమల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలని రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేయాలని, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, శింగనమల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, సురేంద్ర యాదవ్, రత్నమయ్య, సూర్యనారాయణ తదితరులు సోమవారం స్పందన కార్యక్రమంలోభాగంగా తహశీల్దారు ఈశ్వరమ్మకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు సహాయ చర్యలు చేపట్టారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## వర్షం కోసం కాటీగానికాల్వ ప్రజలు భజనలు చేస్తు గ్రామాల్లో పర్యటన

అనంతపురం రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

రాష్ట్రంలో వర్షాలు కురవక రైతులు,ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుడంతో వర్షం కురవాలని కోసం సోమవారం అనంత రూరల్ మండలం కాటీగానికాల్వ గ్రామ ప్రజలు భజన భక్తాదులు రాముల చిత్రప టంతో రూరల్ లోని కక్కల పల్లి, కట్టకిందపల్లి, రుద్రంపేట, పరసాన యపల్లి, అయ్యవారిపల్లిలో ఉదయం 6 గంటలను భజనలు చేస్తు గ్రామాల్లో పర్యటించారు.


వర్షం కోసం రూరల్ గ్రామాల్లో భజనలు చేస్తున్న కాటీగానికాల్వ ప్రజలు

# ఆగస్టు 29న స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రధానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్లలోని పాఠశాలల నుంచి గత సంవత్సరం అడిగిన రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి పోటీలను ఆధారంగా చేసుకుని జిల్లాలో ఉత్తమ ఐదు పాఠశాలలను స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డులు సాధించిన పాఠశాలలు ఐదింటిని ఎంపిక చేశారు. కెసి ప్రభుత్వ హై స్కూల్, కళ్యాణ దుర్గం, జడ్పిహెచ్ఎస్ బికె సముద్రం, ఎజెపి ఎపి బిసిడబ్ల్యూ. ఆర్ఎస్. బాయ్స్ పెన్నోహోబిళం, ఎపి మోడల్ స్కూల్ గార్లదిన్నె, జడ్పిహెచ్ ఎస్ ఆమిదాలలు ఉన్నాయని సెక్రెటరీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29 సందర్భంగా ప్రభుత్వ హై స్కూల్ బాయ్స్ న్యూటౌన్ అనంతపురంలో మధ్యాహ్నంరెండు గంటలకు జరగబోయే ఈ కార్యక్రమానికి ఎంపిక కాబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యా యామ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ బి.సుగుణమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అనంత పురం ప్రెసిడెంట్ డిఈఓ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

